# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 348 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.20.04.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆద్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## తెలంగాణ యువతకు జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు





**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 19**

తెలంగాణ యువతకు జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు లభించనుంది. ఈ మేరకు కార్మిక ఉపాధి శిక్షణ శాఖ అధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (డి ఓ ఎం సి ఓ ఎం).. జపాన్‌లోని రెండు ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. టెర్న్, రాజ్ గ్రూప్ ప్రతినిధులతో సీఎం, రేవంత్ నేతృత్వంలో అధికారుల బృందం ఎంవోయూలు చేసుకుంది. టెర్న్ గ్రూప్ టోక్యోలో ప్రాంతీయ కార్యాలయంతో పాటు సాఫ్ట్‌వేర్, ఇంజనీరింగ్, స్కిల్డ్ వర్కర్ రంగాలలో నియామకాలు చేపడుతుంది.

## తెలంగాణ సచివాలయంలో భద్రత పెంపు.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 19**

సచివాలయంలో కొత్త సీసీ కెమెరాల ఏర్పాటు. నిఘా మరింత పటిష్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సెక్రటేరియట్ కు పెరిగిన నకిలీ ఉద్యోగుల బెడద. భద్రతా పరమైన బెదిరింపు కాల్స్ లో ఇప్పటికే ఒకరి అరెస్ట్. ముఖ్యమంత్రి భద్రతా దృష్ట్యా సీఎం వాహనాలు ఎంట్రీ, ఎగ్జిట్ ప్రాంతాల్లో నాలుగు దిక్కులు కవర్ చేసేలా 360 డిగ్రీల కెమెరాలు ఏర్పాటు.

## టోక్యోలో సుమిధా నదిలో పడవలో ప్రయాణించిన రేవంత్ రెడ్డి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 19**

సుమిధా నది తీర ప్రాంత అభివృద్ధిని పరిశీలించిన బృందం టోక్యో మాదిరి మూసీ తీరాన్ని తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో అధ్యయనం తెలంగాణకు మరో రూ.10,500 కోట్ల పెట్టుబడులు జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన బృందం టోక్యో నగరంలోని సుమిధా నదిలో పడవ ప్రయాణం చేశారు. నదీ తీర ప్రాంత అభివృద్ధిని పరిశీలించారు. టోక్యోలోని ఈ నది తరహాలోనే మూసీ నదీ తీరాన్ని ఆధునికీకరించాలనే లక్ష్యంతో అధ్యయనం సాగించారు. ఇదిలా ఉండగా, అంతకుముందు ఎన్టీటీ డేటా, నెయిసా నెట్ వర్క్స్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం సమావేశమైంది. తెలంగాణలో రూ. 10,500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎన్టీటీ డేటా, నెయిసా నెట్ వర్క్స్ సంస్థలు సుముఖత వ్యక్తం చేశాయి. హైదరాబాద్ నగరంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నాయి.

## ఢిల్లీలో భవనం కూలి 11 మంది మృతి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

న్యూఢిల్లీ : ఈశాన్య ఢిల్లీలోనిముస్తాఫాబాద్ శక్తివిహార్‌లో శనివారం తెల్లవారుజామున నాలుగంతస్తుల భవనం కూలిపోవడంతో నలుగురు పిల్లలుసహా 11 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 11 మంది తీవ్రంగా గాయపడ్డారు. భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఒక దుకాణం స్థంబాన్ని రీ మోడలింగ్ కోసం తొలగించడంతో భవనం కూలిపోయిందనిమృతుల బంధువులు చెబుతున్నారు. ఇంటి యజమానితెహ్సిన్ కూడా మరణించిన వారిలో ఉన్నారు. ఘటనపై దర్యాప్తునకుఢిల్లీ సిఎం రేఖా గుప్తా ఆదేశించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తప్పిన పెను ప్రమాదం



**ఏప్రిల్ 19,నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

భూ భారతి చట్టం- 2025 అవగాహన సదస్సు నిమిత్తం నాగర్ కర్నూల్ జిల్లాకు మంత్రి పొంగులేటి, ఎంపీ మల్లురవి, సంపత్ లు హెలికాప్టర్ కలెక్టరేట్ ఆవరణలో ల్యాండింగ్ చేస్తున్న సమయంలో సిగ్నల్ కోసం బుల్లెట్ ఫైర్ చేయడంతో కింద ఉన్న గడ్డిపై పడి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు, ఫైర్ సిబ్బంది అప్రమత్తమై మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది.

## పిఎంశ్రీకి నిధులేవి?

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

న్యూఢిల్లీ : పిఎంశ్రీ (పిఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకం కింద బీహార్, నాగాలాండ్‌సహా మూడు రాష్ట్రాలకు ఒక్క రూపాయి నిధులైనా రాలేదు. ఈ పథకం కింద కేంద్రం తన వాటాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణాసహా 17 రాష్ట్రాలకు 25 శాతం మించి నిధులు అందించలేదు. దేశంలోని 14,500 పిఎంశ్రీ పాఠశాలల్లో విద్యార్థులకు అత్యంత నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో 2022 సెప్టెంబరులో కేంద్ర క్యాబినెట్ ఈ పథకానికి ఆమోదముద్ర వేసింది.

## జపాన్ తెలుగు సమాఖ్య నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీచ్ స్క్రోలింగ్ పాయింట్స్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 19**

తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించాం.. తెలంగాణలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నాం ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందాం టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్ ఫ్రంట్ పరిశీలించాం. నీరు మన సంస్కృతికి, అభివృద్ధికి ప్రతీక మూసీ నది ప్రక్షాళనకు కొంతమంది అడ్డుపడుతున్నారు ఢిల్లీలో కాలుష్యంతో అన్ని సంస్థలకు సెలవులు ఇస్తున్న పరిస్థితి ఉంది కేవలం కాలుష్యంతో ఢిల్లీ నగరం స్థంభించే పరిస్థితి ఉంటే.. మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా. అందుకే హైదరాబాద్ లో మూసీ ప్రక్షాళన చేయాలని నేను చెబుతున్నా.. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి అత్యంత కీలకమైన అంశాలు తెలంగాణలో పెట్టుబడులు పెరగాలి, పరిశ్రమలు పెరగాలి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. ఈ తెలంగాణ అభివృద్ధిలో మీ అందరి సహకారం అవసరం ఎవరికి చేతనైనంత వారు చేయగలిగింది చేస్తే.. ప్రపంచంతోనే మనం పోటీ పడొచ్చు మీ ఆలోచనలను రాష్ట్ర




ప్రభుత్వంతో పంచుకోండి సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం ఏమిటో మీకు తెలుసు..

## వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం.. కేటీఆర్ కీలక ప్రకటన

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్‌లోని కాలనీలు, బస్తీల్లో పార్టీ జెండా ఎగురవేసి, 27న జరిగే ఆవిర్భావ సభ కోసం దండులా కదలాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ తెలంఆణ ప్రజల ఇంటి పండుగ అని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలు, కార్యకర్తలతో తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తామని తెలిపారు. కౌన్సిలర్లకు విప్ జారీ చేస్తామని, ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి పిచ్చి పనులతో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో అసహ్యం పెరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సాధించిన విజయాలు అసమాన్యమైనవని, అనితర సాధ్యమైనవని కొనియాడారు. 2017 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 150కి 99 కార్పొరేట్ స్థానాలు గెలిచి బీఆర్ఎస్ చరిత్ర సృష్టించిందని చెప్పారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో క్లీన్



స్వీప్ చేశామన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఓఆర్ఆర్ లోపల గులాబీ జెండానే ఎగిరిందని తెలిపారు. హైదరాబాద్ వాసుల ముందు కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు, దొంగనాటకాలు పనిచేయవని అన్నారు. హైడ్రా పేరుతో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అరాచకం సృష్టించారని కేటీఆర్ అన్నారు. తన అన్న ఇంటిని కూల్చలేదు, ధనవంతుల ఇళ్లను ముట్టుకోలేదని తెలిపారు. గరీబోళ్ల ఇండ్లను కోర్టు సెలవులు చూసుకుని హైడ్రా ప్రతాపం చూపించిందని విమర్శించారు. హైకోర్టు మొట్టికాయలు వేసినా హైడ్రా తన పనితీరు మార్చుకోలేదని అన్నారు. హైడ్రా దెబ్బ, రేవంత్ చేతగానితనానికి హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పతనమైందని తెలిపారు. లక్ష మంది ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదల కడుపు కాంగ్రెస్ కొట్టిందని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు డబ్బులు లేవని అంటున్న సీఎం రేవంత్ రెడ్డి.. లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ అంటున్నారని మండిపడ్డారు. మూసీతో మురిసే రైతులు ఎందరు? వచ్చే ఉద్యోగాలు ఎన్ని? అని అంటే రేవంత్ రెడ్డి దగ్గర సమాధానం లేదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్టీపీలను కట్టి మూసీలోకి వ్యర్థాలు పోకుండా చేశామని గుర్తుచేశారు. మూసీ కోసం ఇండ్లను కోల్పోయినవారు బూతులు తిడితే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, ఈ సన్నాహక సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్లు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## జెఇఇ మెయిన్ ఫలితాలు విడుదల

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

న్యూఢిల్లీ బ్యూరో : ఇంజినీరింగ్ ఎంట్రన్స్ జెఇఇ (మెయిన్)లో 24 మంది అభ్యర్థులు 100 స్కోర్ సాధించారు. శనివారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) జెఇఇ మెయిన్ ఫలితాలను విడుదల చేసింది. రాజస్థాన్ నుంచి ఏడుగురు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర నుండి ముగ్గురు చొప్పున, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, గుజరాత్ నుండి ఇద్దరు చొప్పున, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక్కొక్కరు టాపర్లుగా నిలిచారు. టాపర్లలో ఇద్దరు విద్యార్థినులు ఉన్నారు. 21 మంది టాప్-స్కోరింగ్ అభ్యర్థులు జనరల్ కేటగిరి నుంచి వచ్చినప్పటికీ, జాబితాలో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి తరగతుల నుంచి వచ్చిన వారు ఒక్కొక్కరు ఉన్నారు.

కీలకమైన పరీక్షకు సంబంధించిన రెండో ఎడిషన్‌కు 9.92 లక్షల మంది, మొదటి ఎడిషన్‌లో 10.61 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. పొందిన మార్కులను పరీక్షలు రాసిన వారు ప్రతి సెషన్‌కు 100 నుంచి 0 వరకు స్కేల్‌గా మారుస్తారని అధికారి తెలిపారు. జెఇఇ (మెయిన్) పేపర్ 1, పేపర్ 2 ఫలితాల ఆధారంగా అభ్యర్థులు జెఇఇ (అడ్వాన్స్‌డ్)కు హాజరు కావడానికి



షార్ట్‌లిస్ట్ చేయబడతారని తెలిపారు. ఇది దేశంలోని 23 ప్రముఖ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)ల్లో ప్రవేశానికి నిర్వహించే పరీక్షగా చెప్పొచ్చు. పరీక్షను తెలుగుసహా 13 భాషల్లో నిర్వహించారు. జెఇఇ (మెయిన్) రెండో ఎడిషన్ 300 నగరాల్లోని 531 ప్రత్యేక పరీక్షా కేంద్రాల్లో నిర్వహించారు. వీటిలో ఇతర దేశాల్లో 15 మనామా (బహ్రెయిన్), దోహా సిటీ (ఖతార్), షార్జా, అబుదాబి, దుబారు (యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్), మస్కట్ (ఒమన్), రియాద్ (సౌదీ అరేబియా), సింగపూర్, కువైట్ సిటీ (కువైట్), కౌలాలంపూర్ (మలేషియా), ఖాట్మండు (నేపాల్), వెస్ట్ జావా (ఇండోనేషియా), వాషింగ్టన్ (యుఎస్), లాగోస్ (నైజీరియా), మ్యూనిచ్ (జర్మనీ) ఉన్నాయి.

మొదటి ఎడిషన్‌లో 39 మంది, రెండో ఎడిషన్‌లో 110 మంది అభ్యర్థుల ఎన్‌టిఎ స్కోర్‌లను ప్రకటించలేదు. వారు అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో వారి ఫలితాలు ప్రకటించలేదు. 'ఈ అభ్యర్థులతో పాటు 23 మంది అభ్యర్థుల ఫొటోలు, బయోమెట్రిక్ వివరాలు, ఇతర వ్యక్తిగత సమాచారంలో వ్యత్యాసాల కారణంగా వారి ఫలితాలను నిలిపివేశారు. ఈ అభ్యర్థులు తమ ఫలితాలను ప్రకటించడానికి నిర్ణీత తేదీలోపు గెజిటెడ్ అధికారితో ధ్రువీకరించబడిన ఫొటోలను ఎన్‌టిఎకి అందించాలి' అని ఎన్‌టిఎ సీనియర్ అధికారి తెలిపారు.

## వరంగల్ జిల్లాలో మరో మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య..







ఏప్రిల్ 19,నివాస్ న్యూస్ ప్రతినిధి:– చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన అర్చన అనే మహిళా కానిస్టేబుల్ కాజీపేట దర్గా ప్రాంతంలో ఘటన 2022లో వివాహం, కొద్దిరోజులకే విడాకులు అప్పటి నుంచి మానసిక వేదన పడుతున్న అర్చన మరోవైపు.. పెళ్లి కావడం లేదని ఇటీవల నిలిబండ తండాలో నీలిమ అనే కానిస్టేబుల్ సూసైడ్

## ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్: ఉద్యోగ విరమణ పొందుతున్న జి ఎల్లప్ప టీచర్ దంపతులను శాలువాతో సత్కరించిన స్థానిక శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇన్నాళ్లు పాఠశాలలో సేవలు అందించి, ఉద్యోగ విరమణ పొందుతున్న జి ఎల్లప్ప టీచర్ కి అభినందనలు తెలియజేశారు. వారి సలహాలు సూచనలు కూడా రాబోయే తరానికీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ రెడ్డి మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నందిమల్ల బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా అమరచింత: జడ్ పి రోడ్డు నుండి నందిమల్ల గ్రామం వరకు నూతన బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీత దయాకర్ రెడ్డి , కల్లు గీత సంఘం చైర్మన్ నాగరాజ్ గౌడ్ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు. అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## నా చావుకు నేనే కారణం కానిస్టేబుల్ సూసైడ్ కేసులో కీలక విషయాలు



వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 19

తెలంగాణ వరంగల్ జిల్లా కాజీపేటలో అర్చన అనే మహిళా కానిస్టేబుల్ శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ కేసులో కాజీపేట సీఐ కీలక విషయాలు తెలిపారు. అర్చనకు 2022లో వివాహం జరగగా.. మనస్పర్థలు రావడంతో 2023లో భార్యాభర్తలు విడాకులు తీసుకున్నారు. అయితే 2 ఏళ్లుగా ఆమె డ్యూటీకి వెళ్లకుండా ఇంట్లోనే ఉంటూ గ్రూప్స్ కు ప్రిపేర్ అవుతుందన్నారు. డైవర్స్ అవడంతో మనస్తాపానికి గురై 'నా ఆత్మహత్యకు నేనే కారణం' అంటూ లేఖ రాసి సూసైడ్ చేసుకుందని తెలిపారు.

## రాజధానికి భూముల్ని లాక్కోవద్దు

నివాస్ న్యూస్ ప్రతినిధి తాడేపల్లి : రాజధాని నిర్మాణంలో బలవంతంగా రైతులభూములు లాక్కోవడం సరికాదని రైతుసంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర్‌రావు అన్నారు. రాజధానిలో ఇంతవరకు ల్యాండ్ పూలింగ్‌లో భూములివ్వని పెనుమాక, ఉండవల్లి రైతుల విస్తృత సమావేశం ఉండవల్లిలోని రైసుమిల్లు ఆవరణలో శనివారం నిర్వహించారు. సమావేశానికి రాజధాని రైతుసంఘం డివిజన్ అధ్యక్షులు కె.ఈశ్వర్‌రెడ్డి అధ్యక్షత వహించగా శివశంకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులపై కక్ష సాధింపు చర్యలుకు పూనుకోవద్దని కోరారు. బలవంతంగా భూసేకరణ చేస్తామంటూ అధికారులు ప్రకటనలివ్వడం మానుకోవాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జైబాపు,జై భీం,జై సంవిధానం రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ




నివాస్ న్యూస్ లక్ష్మీదేవిపల్లి

భద్రాద్రిజిల్లా,లక్ష్మీదేవిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము. చౌదరి ఆద్వర్యంలో శనివారం జైబాపు,జై భీం,జై సంవిధానం రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోత్.రాందాస్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ బీజేపీ పాలకులు దేశంలో భారత రాజ్యాంగం స్థానంలో మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయుటకు చేయని ప్రయత్నం చేస్తున్నారని, సూర్య చంద్రులు ఉన్నంతకాలం భారతదేశంలో గాంధీజీ ఐడియాలజీని, డా. అంబేద్కర్ చే రచించబడిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నంతకాలం ఎవరూ మార్చలేరని చెప్పారు. ఈ సందర్భంగా హాజరైన కార్యకర్తలతో రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జై బాపు,జై భీం,జై సంవిధానం, లక్ష్మిదేవిపల్లి మండల ఇంచార్జీ దళ్ సింగ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచిపూడి జగన్, ఏనుగుల అర్జున్ రావు, ఎల్లావుల పాపారావు,పూణెం శ్రీనివాస్,జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్ పాషా,బలరాం నాయక్,బండ వెంకటేశ్వర్లు, ముద్దంగుల శేఖర్,గోలి శ్రీను, ఈశ్వర్,తరాల కుమార్,బుర్ర రామారావు,చంద్రారెడ్డి, ఏనుగుల వెంగళరావు,సతీష్ ఆర్.ఎం.పి,ప్రభాకర్ రెడ్డి, ఆకుతోట ఆంజనేయులు, గౌరీ శంకర్,బుర్ర వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


## నన్ను ఒక్కదాన్నే టార్గెట్ చేస్తున్నారా



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 19

హెచ్ సి యువివాదంలో – లో పోస్టును రీపోస్ట్ చేసిన కేసులో విచారణకు హాజరైన స్మితా సబర్వాల్ ఈ పోస్ట్‌ను 2000 మందికి పైగా వ్యక్తులు షేర్ చేశారని మరి వారి మీద కూడా చర్యలు ఉంటాయా లేదా నన్ను ఒక్కదాన్నే టార్గెట్ చేస్తున్నారా అంటూ దానిపై స్పష్టత కోరిన స్మితా సబర్వాల్

## తెలంగాణ పోలీస్ వారి కీలక హెచ్చరిక




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 19

ఇటీవల జరిగిన కొన్ని అంశాల ఆధారంగా సోషల్ మీడియాపై తీవ్ర స్థాయిలోనే పోలీసులు దృష్టి సారించినట్లు తెలిసింది. 'సోషల్ మీడియాలో పోస్టింగ్స్, రీ పోస్టింగ్స్ చేసేముందు జాగ్రత్త. వ్యక్తిత్వ హననం, ఇతరుల్ని కించపరిచేలా పోస్టులు చేస్తే చర్యలు తప్పవు. శ్రుతిమించిన చేష్టలపై నిఘా ఉంటుందని గ్రహించండి. సోషల్ మీడియాలో ఏదైనా పోస్ట్ చేసేటప్పుడు పరిణామాలను ఆలోచించండి' అంటూ తెలంగాణ పోలీస్ ట్వీట్ చేసింది.

## ఈ-వ్యర్థాలపై అవగాహన పెంచుకోవాలి

గుంటూరు : ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ పరికరాల వ్యర్థాల నిర్వహణ శాస్త్రీయ పద్ధతిలో చేయటం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోగలమని, ప్రజల్లో ఈ అంశంపై విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈ–వ్యర్థాల నిర్వహణపై గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో చీఫ్ సెక్రెటరీ విజయానంద్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభిరామ్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జేసీ ఎ.భార్గవ్‌తేజ, నగర కమిషనరు పి.శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి మేయర్ షేక్.సజీలా, ఎమ్మెల్యేలు మహమ్మద్ నసీర్ అహ్మద్, గల్లా మాధవి, బి.రామాంజనేయులు పాల్గొన్నారు. తొలుత విజ్ఞాన మందిరం ఆవరణలో వివిధ సంస్థలు, పాఠశాలలు ఏర్పాటు చేసిన ఈ వ్యర్థాల స్టాల్స్, ఫొటో ఎగ్జిబిషన్‌ను విజయానంద్, అధికారులు, ఎమ్మెల్యేలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటారు. నగరలో ఈ–వ్యర్థాల సేకరణ కోసం వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో విజయానంద్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఉపకరణాలు ప్రతి ఒక్కరూ విరివిగా వినియోగిస్తున్న నేపథ్యంలో ఈ–వ్యర్థాలను సరైన పద్ధతిలో ప్రాసెస్ చేయకుండా పారవేస్తే భూ కాలుష్యం, నీటి కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతారన్నారు. ఈ–వ్యర్థాల సేకరణకు గుంటూరుతోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రెడ్యూస్, రీయూజ్, రీ సైక్లింగ్ సెంటర్లును ఏర్పాటు చేస్తామన్నారు. ఈ–వ్యర్థాలను ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్ల నిర్వహణ ద్వారా సంపద సృష్టించవచ్చన్నారు.

## ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరించిన మహబూబాబాద్ డిఎం అండ్ హెచ్ ఓ రవి రాథోడ్....





హనుమకొండ జిల్లా ఏప్రిల్ 19 నివాస్ న్యూస్ ప్రతినిధి:– హనుమకొండ నక్కలగుట్ట లో మాజీ జెడ్పిటిసి వీరమ్మ గోపి సింగ్ నాయక్ నివాసంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ డైరీ ని మహబూబాబాద్ డిఎం అండ్ హెచ్ ఓ రవి రాథోడ్, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర బానోతు వెంకన్న నాయక్ మరియు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు లావుడియా రాజు నాయక్ గోపీసింగ్, ఐసిఐసిఐ మేనేజర్ కిరణ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు గుగులోతూ హుస్సేన్ నాయక్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ మెంబర్ లావుడియా రాజు నాయక్, హనుమకొండ జిల్లా నాయకులు భూక్య శ్రావణ్ కుమార్, లావుడియా బాలు, జేఏసీ కన్వీనర్ నాగేశ్వరరావు మూడెత్తుల రవి తదితరులు పాల్గొన్నారు.


## హనుమకొండ లోని కార్పొరేషన్ డివిసన్స్ లలో పేరుకుపోయిన స్థానిక, ప్రజా సమస్యలను పరిష్కరించాలి...




హనుమకొండ ఏప్రిల్ 19,నివాస్ న్యూస్ ప్రతినిధి:–

హనుమకొండ నక్కలగుట్ట మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నాలో సిపిఎం మండల కార్యదర్శి వాంకుడోతు వీరన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఈరోజు ఏప్రిల్ 19న సిపిఎం పార్టీ హనుమకొండ మండల పశ్చిమ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు వల్లెపు రాజు అధ్యక్షతన నక్కలగుట్ట మున్సిపల్ సర్కిల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు, ఈ ధర్నాలో సిపిఎం మండల కార్యదర్శి వాంకుడోతు వీరన్న మాట్లాడుతూ గత వారం రోజులుగా సిపిఎం హనుమకొండ మండల పశ్చిమ కమిటీ ఆధ్వర్యంలో పలు కాలనీలలో ప్రజా సమస్యల అధ్యయన సర్వేలు నిర్వహించామని, అందులో ప్రధాన సమస్యలైనా సమ్మయ్య నగర్ 100 ఫీట్ రోడ్ స్ట్రీట్ లైట్స్, సైడ్ డ్రైనేజీ, బ్రిడ్జి కి ఫెన్సింగ్ జాలి చెత్తపోయకుండా ఏర్పాటు చేయాలనీ , సమ్మయ్య నగర్ నుండి ప్రెసిడెన్స్ స్కూల్ వరకు డ్రాప్ వాల్ ఏర్పాటు చేయాలనీ, పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, మంచినీటి సమస్యలను పరిష్కరించాలని, రోడ్స్, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేసారు. ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని ఉంటున్న పేద ప్రజలందరికీ ఇండ్ల పట్టాలి ఇచ్చి ఇందిరమ్మ పథకం ద్వారా పక్కా గృహాలు నిర్మించాలని, ఆ కాలనీలలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని, వివిధ కార్పొరేషన్ల ద్వారా లోన్లు అందించాలని, గ్యాస్ సబ్సిడీ, ఉచిత విద్యుత్ అందరికీ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, గత ఐదు సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వడం లేదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేసారు. సిపిఎం జిల్లా నాయకులు టి.ఉప్పలయ్యమాట్లాడుతూ ఇప్పటికే పూర్తయినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేద ప్రజలకు పంచాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ఇండ్లకు హోల్డర్ అని ఇంటి నెంబర్ కేటాయించారని హోల్డర్ కాకుండా యజమాని పేరు మీదగా ఇంటి నెంబర్లు కేటాయించాలని, మండలం లోని కార్పొరేషన్ దివిసిఒన్స్ లను సమగ్రంగా అభివృద్ధి చేయాలని లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని పేద ప్రజలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం సిపిఎం సర్వేలో వెల్లడైన సమస్యల పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను మునిసిపల్ సర్కిల్ అధికారి కి అందించారు. ఈ ధర్నాలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, డి.భాను నాయక్, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఎం.రమాదేవి, మండల నాయకులు అలుగోజు చారి, ముదురు మంజుల, జెల్లెపల్లి మానస, లాలూ, రమేష్, రవి, కే.సుదర్శన్ , లచ్చమ్మ, జగన్, దశరథం, సుధాకర్, భూక్యా లాలు తదితరులు పాల్గొన్నారు

## భాగ్యలక్ష్మి సురేందర్ కుమార్తె డాక్టర్ అఖిల అల్లుడు సాఫ్ట్వేర్ అన్నమయ్య పెళ్లికి హాజరైన మిత్ర బృందం



పెద్దపెల్లి జిల్లా ఏప్రిల్ 19 నివాస్ న్యూస్ ప్రతినిధి:– పెద్దపెల్లి జిల్లా అబ్బాపూర్ ఫంక్షన్ హాల్ లో అఖిల అన్నమయ్య దంపతులను ఆశీర్వదించిన చిన్ననాటి మిత్రులు 94 95 బ్యాచ్ క్లాస్ మెంట్స్ ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు లావుడియా పల్లవి రాజు నాయక్ పోస్టల్ డిపార్ట్మెంట్ మూడెత్తుల రవి కాలేజీ ఇంచార్జ్ గూడెపు రఘుపతి ఉంద్రాతి కృష్ణ సిల్క్స్ చైర్మన్ ముంద్రాతి గోపికృష్ణ కుదురుపాక వెంకట రమేష్ గవర్నమెంట్ టీచర్ తుల సునీత ఆర్టీసీ ఆశా వర్కర్ సౌందర్య పాల్గొని ఆర్టీసీ డిపార్ట్మెంట్ భాగ్యలక్ష్మి గవర్నమెంట్ టీచర్ సురేందర్ కుమార్తె డాక్టర్ అఖిల అల్లుడు సాఫ్ట్వేర్ అన్నమయ్యను నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మిత్ర బృందం మా కుమార్తె వివాహానికి వచ్చి ఆశీర్వదించిన మిత్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకున్న భాగ్యలక్ష్మి సురేందర్

## భారత రాష్ట్ర సమితి రజతోత్సవా బహిరంగ సభను విజయవంతం చేయండి

### నియోజకవర్గ బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి






జిన్నారం నివాస్ న్యూస్ ఏప్రిల్ 19

భారత్ రాష్ట్ర సమితి రాజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కో–ఆర్డినెటర్ ఆదర్శ్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం గడ్డపోతారం పిలిగిల ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన జిన్నారం మండలం మరియు బొల్లారం మునిసిపాలిటీ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ జండా ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెలా 27వ తేదీన వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లి విజయవంతం చేయాలని కార్యకర్తలు దిశానిర్దేశం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆయన ప్రశ్నించారు.ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో రోబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.నాయకులు కార్యకర్తలు పార్టీ పట్ల నిబద్ధతతో పని చేయాలని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని కేసీఆర్ గారు మళ్ళీ ముఖ్యమంత్రి కావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.27వ తేదీన జరిగే బహిరంగ సభకు నియోజకవర్గ పరిధిలోని నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోలన్ బాల్ రెడ్డి,వెంకటేశం గౌడ్,సోమి రెడ్డి,తొంట అంజయ్య,పృథివి రాజ్, స్థానిక మాజీ సర్పంచ్ ప్రకాశం చారి,మణిక్ యాదవ్,తాజా మాజీ సర్పంచుల,మాజీ ఎంపీటీసీలు,మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు మద్దతిస్తున్నాం హరీశ్ రావు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 19**

దేశవ్యాప్తంగా మే 20న కార్మికుల సమ్మెకు బి ఆర్ ఎస్ పార్టీ తరపున మద్దతిస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. సిద్దిపేటలో శనివారం నిర్వహించిన కార్మిక సంఘాల సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. కార్మికుల పట్ల కేంద్రం వైఖరి దుర్మార్గంగా ఉందని విమర్శించారు. 'మొదటినుంచీ బిజెపికార్మిక వ్యతిరేక పార్టీ. ఈఎస్ఐ ఆస్పత్రుల్లో మందులు లేవు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను వెంటనే రద్దుచేయాలి' అని డిమాండ్ చేశారు.

# ప్రారంభంకానున్న చార్‌ధామ్ యాత్ర మే 2న కేదార్‌నాథ్ ఓపెన్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 19**

చార్‌ధామ్ యాత్రలో ముఖ్యమైన కేదార్‌నాథ్ ఆలయాన్ని మే 2న భక్తుల కోసం తెరుచుకోనున్నట్లు ఆలయ కమిటీ ప్రకటించింది. బద్రీనాథ్ ఆలయం మే 4న ప్రారంభంకానుంది. అలాగే, మద్‌మహేశ్వర ఆలయం మే 21న, తుంగనాథ్ ఆలయం మే 2న తెరుస్తామని కమిటీ వివరించింది. హిమపాతం కారణంగా ఈ దేవస్థానాలు కేవలం వేసవికాలంలోనే కొద్ది రోజులు తెరిచి ఉంటాయి. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేపడుతున్నారు.


# గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలని టీజీపీఎస్సీని ఆదేశించిన హైకోర్టు




**హైదరాబాద్, నివాస్ న్యూస్ఏప్రిల్ 19**

విచారణ పూర్తయ్యే వరకు నియామక పత్రాలు ఇవ్వొద్దని పేర్కొన్న కోర్టు అయితే సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగించవచ్చని టీజీపీఎస్సీకి నిన్న గురువారం ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు.

# ఏప్రిల్ 22న ఇంటర్ ఫలితాలు విడుదల




**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 19**

తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలను ఈ నెల 22న విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఫలితాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విడుదల చేయనున్నారు. ఈ సంవత్సరం మార్చి 5 నుండి 25వ తేదీ వరకు ఇంటర్ పత్రిక పరీక్షలు నిర్వహించబడిన సంగతి తెలిసిందే. కాగా ఫలితాల విడుదల కోసం విద్యార్థులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.

# కాలేజ్ భవనం పై నుంచి దూకి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య



**నల్గొండ, నివాస్ న్యూస్ఏప్రిల్ 19**

సూర్యాపేట - చిలుకూరు మండలం గేట్ ఇంజినీరింగ్ కాలేజ్ భవనం పై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డ బీటెక్ విద్యార్థిని కృష్ణవేణి ఆత్మహత్యకు ముందు తల్లితోనే హాస్టల్ గదిలో కృష్ణవేణి తెలవారుజామున కాలేజ్ భవనం పై నుంచి దూకి ఆత్మహత్య కాలేజ్ యాజమాన్య వేధింపులే ఆత్మహత్యకు కారణమా లేదా కుటుంబ కలహాలేమైనా ఉన్నాయా అనే కోణంలో విచారణ చేపట్టిన పోలీసులు మంచిర్యాల జిల్లా జైపూర్ మండలానికి చెందిన కృష్ణవేణి.


# అనిల్ కుంబ్లేతో డీకే శివకుమార్ మంతనాలు రాజకీయాల్లో చేరుతున్నాడా?




**కర్ణాటక /హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 19**

టీమిండియా దిగ్గజ క్రికెటర్ అనిల్ కుంబ్లేను కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ విషయాన్ని ఎక్స్ ద్వారా పంచుకున్న శివకమార్ దేశానికి, రాష్ట్రానికి కుంబ్లే చేసిన సేవలను కొనియాడారు. దీనికి కుంబ్లే కూడా స్పందించాడు. తనను కలిసేందుకు విలువైన సమయాన్ని వెచ్చించినందుకు కృతజ్ఞతలు తెలిపాడు. అయితే, ఈ సమావేశం వెనుకున్న కారణాలు తెలియరాలేదు. మరోవైపు, ఇద్దరి కలయికపై సోషల్ మీడియాలో రకరకాల కామెంట్లు వినిపిస్తున్నాయి. కుంబ్లేను డీకే రాజకీయాల్లోకి ఆహ్వానించారని చెబుతున్నారు. అయితే, కుంబ్లే మాత్రం ఇది వ్యక్తిగత సమావేశమని కొట్టి పడేశాడు.


# గచ్చిబౌలి - AIG హాస్పిటల్ పైకి ఎక్కి దూకుతానంటూ మహిళ హల్చల్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 19**

ఉద్యోగం నుండి తీసేసినందుకు దూకుతానంటూ హాస్పిటల్ బిల్డింగ్ ఎక్కిన మహిళ హాస్పిటల్ లో టెంపరరీ ఉద్యోగం చేస్తున్న మహిళ భారీగా చేరుకున్న పోలీసులు హాస్పిటల్ యజమాన్యం తనకు భరోసా కల్పిస్తేనే అక్కడినుంచి కిందికి దిగుతానని మొండిపట్టు సుమారు గంట నుంచి ఫోన్లో మహిళతో మాట్లాడుతున్న పోలీసులు.

# ఫ్యాన్సీ నంబర్లతో తెలంగాణ రవాణాశాఖకు భారీ ఆదాయం





**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 19**

తెలంగాణ రవాణాశాఖకు ఫ్యాన్సీ నంబర్లతో భారీగా ఆదాయం చేకూరింది. ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయానికి శనివారం ఒక్క రోజే రూ. 3.71 కోట్ల ఆదాయం వచ్చింది. టీజీ09 ఎఫ్ 0001 నంబర్‌ను రూ. 7.75 లక్షలకు సినీనటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ దక్కించుకున్నారు. టీజీ09 ఎఫ్ 0009 నంబర్‌ను రూ. 6.70 లక్షలకు కమలయ్య హై సాఫ్ట్ సంస్థ కొనుగోలు చేసింది. టీజీ09 ఎఫ్9999 నంబర్‌ను రూ. 99,999కు ఇకో డిజైన్ స్టూడియో సంస్థ కొనుగోలు చేసింది.

# జివిఎంసి మేయర్ పీఠం కూటమిదే

గ్రేటర్ విశాఖ బ్యూరో : విశాఖ జివిఎంసి మేయర్ పీఠాన్ని టిడిపి కూటమి కైవసం చేసుకుంది. వైసిపికి చెందిన మేయర్ గొలగాని హరి వెంకటకుమారిపై తెలుగుదేశం, జనసేన, బిజెపిలు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. శనివారం ఉదయం 11 గంటలకు జివిఎంసిలో ఇన్‌ఛార్జి కమిషనర్, జిల్లా కలెక్టర్ ఎంఎన్. హరేందిర ప్రసాద్ అధ్యక్షతన కౌన్సిల్ ప్రత్యేక సమావేశం జరిగింది. జివిఎంసిలో అవిశ్వాసం నెగ్గేందుకు 74 మంది సభ్యుల మద్దతు అవసరం కాగా అవిశ్వాసానికి అనుకూలంగా టిడిపి కూటమి పార్టీల కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటేశారు.

# కూకట్ పల్లి జర్నలిస్టుల అండగా నిలిచిన వడ్డేపల్లి రాజు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 19**

జర్నలిస్టుల సంక్షేమానికి కోటి విరాళం తన జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కు అందజేత అభినందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేం నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేసే జర్నలిస్ట్ యోధులకు కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అండగా నిలిచారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, శాశ్వత నిధిని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. శనివారం నిర్వహించిన వడ్డేపల్లి రాజు(రాజేశ్వరరావు) జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కును మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో అందజేశారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను చూసి తాను చెల్లించానని ఈ సందర్భంగా తెలిపారు. తన సూచన మేరకు కూకట్పల్లిలోని సీనియర్ జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి కూకట్పల్లి జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. తాను ఇస్తున్న కోటి రూపాయలను జర్నలిస్టులు శాశ్వత అవసరాలైన భూమి కొనుగోలు కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజును అభినందించారు. నాయకులకు, జర్నలిస్టులకు ఎంతో విడదీయరాని బంధం ఉంటుందని... ఈరోజు రాజు చేసిన పని మరింత బలోపేతం చేసిందని ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ సొంత కుటుంబాలను సైతం వదిలేసి ప్రజల సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంటారని కొనియాడారు. యాజమాన్యాల నుంచి వచ్చే జీతభత్యాలు అంతంతమాత్రంగానే ఉంటాయని అన్నారు. జర్నలిస్టులకు పెద్ద మొత్తంలో డబ్బులను అందజేసేందుకు ముందుకు వచ్చిన రాజు మనసు ఎంతో గొప్పది అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని జర్నలిస్టులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, ప్రధాన కార్యదర్శి దయాసాగర్, కోశాధికారి ఎం ఏ కరీం, సీనియర్ జర్నలిస్టులు తొట్ల పరమేష్, నిమ్మల శ్రీనివాస్, విద్యా వెంకట్, నవీన్ రెడ్డి, వేణుమాధవ్, మాణిక్య రెడ్డి, నాగరాజు, లక్ష్మణ్, హరి, దామోదర్, విష్ణు, రాము, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎంటీఎస్ అత్యాచార ఘటనలో బిగ్ ట్విస్ట్!!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 19**

మార్చి 22న సంఘటన ఛాలెంజ్ గా తీసుకుని విచారించిన పోలీసులకు విస్తుపాయే నిజాలు రీల్స్ పిచ్చే కారణమన్న పోలీసులు అత్యాచారమే జరగలేదని నిర్ధారణ తె లంగాణ రాష్ట్రంలో (సంచలనం సృష్టించిన ఎంఎంటీఎస్ రైలులో అత్యాచార ఘటనలో కీలక మలుపు చోటు చేసుకుంది. మార్చి 22న ఎంఎంటీఎస్ రైలులో అత్యాచారం జరిగిదంటూ ఓ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే యువతి పోలీసులు తప్పుదోవ పట్టించినట్లు బయటపడింది. అసలు ఆమెపై అత్యాచారమే జరగలేదని నిర్ధారణ అయ్యింది. దీంతో ఈకేసును పోలీసులు మూసివేశారు. అయితే అసలు ఏం జరిగిందో తెలిసి పోలీసులు కూడా షాక్ అయ్యారు. ఇంతకీ పోలీసులను యువతి ఎలా తప్పుదోవ పట్టించింది.. అసలేం జరిగిందో ఇప్పుడు తెలుసుకుందాం. ఇప్పటి యువతకు రీల్స్ పిచ్చి అధికం. ఎక్కడ పడితే అక్కడ ఎప్పుడు పడితే అప్పుడు రీల్స్ కోసం తెగ ఆరాటపడుతుంటారు. ఒక్కో సారి రీల్స్ చేస్తూ ప్రాణాలను కూడా రిస్క్‌లో పెట్టేస్తారు. ఆ కోవకు చెందిందే ఈ యువతి కూడా. సదరు యువతి ఎంఎంటీఎస్ రైళ్లో రీల్స్ చేసేందుకు ప్రయత్నించింది. అయితే రీల్స్ చేస్తుండగా ప్రమాదవశాత్తు రైలు నుంచి జారి కిందపడింది యువతి. దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది. ఇంట్లో తెలిస్తే మందలిస్తారనవే భయంతో తాను చేసిన పనిని కప్పిపుచ్చుకునేందుకు సరికొత్త నాటకానికి తెరతీసింది ఆమె. తనపై అత్యాచారం జరిగిందంటూ కట్టుకథను అల్లేసింది. అదే విషయాన్ని పోలీసులను చెప్పి.. వారిని కూడా బురిడీకొట్టించే ప్రయత్నం చేసింది. పోలీసులకు అనుమానం రాకుండా సక్సెస్‌ఫుల్‌గా తప్పుదోవ పట్టించింది కూడా. అయితే ఎంఎంటీఎస్‌లో యువతిపై అత్యాచార ఘటనను మాత్రం పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. ఎలాగైనా నిందితుడిని పట్టుకోవాలని ఆ దిశగా ప్రయత్నాలు చేపట్టారు. నిందితుడి కోసం తీవ్రంగా శ్రమించారు కూడా . ఈ క్రమంలో అసలు విషయం బయటపడింది. దాదాపు 250 సీసీ కెమెరాలను జల్లెడపట్టారు పోలీసులు. 100 మందికిపైగా అనుమానితులను ప్రశ్నించారు. కానీ ఎక్కడా కూడా ఎలాంటి ఆధారం దొరకకపోవడంతో తీవ్ర గందరగోళంలో ఉండిపోయారు. చివరకు అనుమానం వచ్చిన పోలీసులు యువతిని తమదైన స్టైల్లో ప్రశ్నించగా.. అసలు నిజం బయటకు వచ్చింది. అసలు తనపై అత్యాచారం జరగలేదని.. రీల్స్ చేస్తూ ట్రైన్‌లో నుంచి కింద పడినట్లు పోలీసుల ఎదుట నిజం ఒప్పుకుంది యువతి. దీంతో పోలీసులు యువతిని తీవ్రంగా మందలించినట్లు తెలిస్తోంది. ఇలాంటి ప్రయత్నాలు మరోసారి చేయొద్దని హెచ్చరించినట్లు సమాచారం. అయితే జరగని అత్యాచారాన్ని జరిగిందంటూ పోలీసులను ఉరుకులు పరుగులు పెట్టించిన యువతిపై.. ఇదేం పని అంటూ ప్రతిఒక్కరూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా. అనంతపురం జిల్లాలోకు చెందిన ఓ యువతి స్విగ్గీలో పనిచేస్తూ మేడ్చల్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటోంది. మార్చి 22న సెల్‌ఫోర్ రిపేర్ కోసం సికింద్రాబాద్‌కు వచ్చిన యువతి తిరిగి రాత్రి సమయంలో తెల్లాపూర్ నుంచి మేడ్చల్ వైపు వెళ్లే ఎంఎంటీఎస్ రైలులో ఎక్కింది. ఇక్కడ కట్ చేస్తే.. అల్వాల్ స్టేషన్ సమీపంలో గాయాలతో ఉన్న యువతిని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు అక్కడకు చేరుకుని యువతిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఏం జరిగిందని పోలీసులు ప్రశ్నించగా.. ఎంఎంటీఎస్ రైలులలో ఒంటరిగా ఉన్న తనపై ఓ వ్యక్తి బలాత్కారం చేయబోయాడని.. దీంతో భయంతో కదులుతున్న రైలులో నుంచి బయటకు దూకినట్లు చెప్పుకొచ్చింది. యువతి స్టేట్‌మెంట్ ఆధారంగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనుమానితులను ప్రశ్నించారు కూడా. ఎన్నో సీసీ టీవీ ఫుటేజ్‌లు కూడా పరిశీలించారు. ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో చివరకు యువతిని ప్రశ్నించగా.. తనపై అత్యాచారం జరగలేదని, రీల్స్ చేస్తూ కిందపడ్డాను అంటూ అసలు విషయాన్ని బయటపెట్టింది యువతి.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సమంత

**తిరుమల నివాస్ న్యూస్**

ఏప్రిల్ 19 స్టార్ హీరోయిన్ సమంత శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం జరిగే ప్రత్యేక పూజలో ఆమె పాల్గొన్నారు. దీంతో అర్చకులు ఆమెకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే సమంత ఇటీవల నిర్మాతగా వ్యవహరించిన 'శుభం' మూవీ నటులు కూడా స్వామి వారిని దర్శించుకున్నారు. కాగా సమంత తిరుపతిలోని ఓ కాలేజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం



శ్రీవారిని దర్శించుకున్నారు.

# మిట్టల్‌కు భూముల కేటాయింపు చట్ట విరుద్ధం



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అనకాపల్లి : ఆర్సెలార్ మిట్టల్ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం చట్ట విరుద్ధంగా భూములు కేటాయించిందని, ఆ భూములను వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వ పూర్వ కార్యదర్శి ఇఎఎస్. శర్మ కోరారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌కు ఆయన లేఖ రాశారు. లేఖలోని వివరాలను ఆయన శనివారం మీడియాకు వివరించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో స్టీల్ కంపెనీ కోసం , డిఎల్. పురం తీరంలో క్యాప్టివ్ పోర్టు నిర్మాణం కోసం ఎపిఐఐసికి చెందిన 2,200 ఎకరాలకుపైగా భూములను మిట్టల్ సంస్థకు బదలాయించిన విషయాన్ని ఈ లేఖలో ఆయన ప్రస్తావించారు. ఈ బదలాయింపు ద్వారా 1894, 2013 భూ సేకరణ చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘించిందని ఆయన తెలిపారు. . 'ప్రజా ప్రయోజనాల కోసమని 2010లో ఎపిఐఐసి సేకరించిన 3,873 ఎకరాల జిరాయితీ, డి పట్టా, పేదల సాగు, ప్రభుత్వ భూమిని ప్రయివేటు సంస్థలకు బదలాయించడం చట్ట విరుద్ధం. ఇప్పటికీ భూసేకరణ ప్రక్రియ పూర్తికానందున భూములను ఆర్సెలార్ మిట్టల్‌కు కేటాయించడం చెల్లదు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన వారికి ఉదారమైన పరిహారం ఇవ్వాలి. నష్టపరిహారం, పునరావాసం కల్పించకుండా రైతుల భూములను ఆక్రమించకూడదు. డి పట్టా భూముల్లో చెట్లకు, పేదల సాగు భూములకు, అందులోని చెట్లకు నష్టపరిహారం ఇవ్వకపోవడం బాధాకరం. డి పట్టా రైతులతో సమానంగా సాగుదారులకు నష్టపరిహారం చెల్లించాల్సి వుంది' అని లేఖలో శర్మ పేర్కొన్నారు. జిరాయితీ, ప్రభుత్వ భూములను ప్రైవేట్ కంపెనీలకు బదలాయించకూడదని జగపాల్ సింగ్ వెర్సస్ పంజాబ్ ప్రభుత్వం కేసులో 2011 జనవరి 28న సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకూ వర్తించే ఆ తీర్పు ప్రకారం ప్రభుత్వ భూములను మిట్టల్‌కు బదలాయింపు చేయడం చట్ట విరుద్ధమని తెలిపారు.

# ఘనంగా పియంశ్రీ బాబుకాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం వేడుకలు

## విద్యార్థి కేంద్రంగా ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలి: ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు




**నివాస్ న్యూస్ చుంచుపల్లి**

చుంచుపల్లి మండల బాబుకాంప్ పియంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు శనివారము ఘనంగా వార్షికోత్సవ వేడుకలు పాఠశాల హెచ్ ఎం బి నీరజ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు వృత్తికి అంకితమై పనిచేయాలని , తరగతి గది లో సమూహంగా కాకుండా, ప్రతీ విద్యార్థి కేంద్రంగా బోధన చేయాలని, వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని ఉపాధ్యాయ వర్గాలకు సూచించారు తల్లితండ్రులకు ఎప్పటికప్పుడు వారి పిల్లల ప్రగతిని తెలియ చేయాలని, పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచాలని, విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాటు పడాలని పిలుపు నిచ్చారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు నీరజ వార్షిక నివేదిక సమర్పించారు. ఏడాది మొత్తంగా పాఠశాలలో నిర్వహించిన అన్ని రకాల ఈవెంట్ల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందచేశారు తదనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా,జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్ అధికారి ఎస్.మాధవ రావు, మాజీ మండల పరిషత్ చైర్మన్ బాదవత్ శాంతి,స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవికుమార్,సిపిఐ నాయకులు వెంకన్న, వాసిరెడ్డి మురళి,చంద్రగిరి శ్రీనివాస్, జమలయ్య,యూసుఫ్, బాబుకాంప్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్,స్కౌట్స్ అండ్ గైడ్స్ భరత మాత,విద్యా శాఖ ఎఫ్ఏఓ శ్రీనివాస్,ఎఎంఓ నాగరాజ శేఖర్,టీఎస్ యుటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యం.రాజయ్య,అమ్మ ఆదర్శ పాఠశాల విఓ సౌజన్యలతో పాటు ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి,చందర్ రావు, సునందిని,రమాదేవి,స్టెల్లా జ్ఞానవతి మరియు పాఠశాల తల్లితండ్రులు పాల్గొన్నారు

# ఎంపీపీఎస్ లక్ష్మీదేవి పల్లి నందు గ్రాడ్యుయేషన్ కార్యక్రమం

## చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి



**నివాస్ న్యూస్ లక్ష్మీదేవిపల్లి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి ప్రాథమిక పాఠశాల నందు శనివారం ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం మరియు గ్రాడ్యుయేషన్ సెర్మొనీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీ హెచ్ ఎస్ లక్ష్మీదేవి పల్లి కాంప్లెక్స్ హెచ్ఎం. ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు పై తరగతులకు వెళుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ కష్టపడి చదవాలని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని భక్తులు అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రిటైర్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం వరలక్ష్మి, పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శైలజ, మాధవి,మోతిలాల్ మోహన్ రాథోడ్, సి ఆర్ పి. నాగరాజు, ఎం ఐ ఎస్. రాజేష్ అంగన్వాడి టీచర్ అంజమ్మ మరియు స్కావెంజర్స్ తదితరులు పాల్గొన్నారు

# మెగా డిఎస్సి షెడ్యూల్ విడుదల




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి బ్యూరో : మెగా డిఎస్సి షెడ్యూల్ విడుదలైంది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శనివారం రాత్రి పొద్దుపోయిన తరువాత షెడ్యూల్‌ను ప్రకటించారు. దీని ప్రకారం మొత్తం 16,347 పోస్టులకు నేడు (ఆదివారం– 20వ తేది) నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ నెల 20 నుంచి మే 15 వరకు ఆన్‌లైన్‌లో అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించాల్సి ఉంది. జూన్ 6 నుంచి జులై 6 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు జిల్లాల వారీ ఉపాధ్యాయ ఖాళీల వివరాలను ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం జిల్లా స్థాయి పోస్టులు 14,088, రాష్ట్రం లేదా జోన్ స్థాయి పోస్టులు 2,259గా షెడ్యూల్‌లో పేర్కొన్నారు. పాఠశాల విద్యాశాఖ విభాగంలో మొత్తం 13,192, ట్రైబల్ వెల్ఫేర్ విభాగంలో 881, జువైనెల్ వెల్ఫేర్ విభాగంలో 15 పోస్టులను భర్తీ చేయనున్నారు. మొత్తం మీద 7,487 స్కూలు అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లు 6,599, పిఇటి రెండు పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు షెడ్యూల్‌లో తెలిపారు.

# నూతన ఆలయం కు లక్ష వెయ్యి నూట పదహారు (1.01.116) రూపాయల చెక్కు అందజేసిన కొలగట్ల నరేష్ రెడ్డి



**మంగపేట మండలం నివాస్ న్యూస్ ఏప్రిల్ 19**

శనివారంరోజు మంగపేట మండల రాజుపేట గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయ పునర్: నిర్మాణం కొరకు ప్రముఖ కాంట్రాక్టర్ కొలగట్ల నరేష్ రెడ్డి వారి నాన్న పేరు మీద 01.01.116 రూపాయల చెక్కును ఆలయ కమిటీ కి అందజేశారు.. అదేవిధంగా రాజుపేట గ్రామానికి చెందిన కేతిని సూరిబాబు 50.000 రూపాయలు ఆలయ కమిటీ కి అందజేశారు ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు వల్లిపల్లి శివయ్య, మద్దిపాటి చిన్న, తుమ్మల ముఖర్జీ,నరేందర్ రెడ్డి, బోనుగు హనుమంతరావ్,తుమ్మూరు రాంరెడ్డి, సద్గురు,పోలిన హరిబాబు, గంటా రామారావు,బండ్ల చిన్నబాబు, కర్రీ నాగేంద్రబాబు,చదలవాడా సంబశివారావు,బాబురావు,వెంగల బుచ్చిరెడ్డి,మహేష్ ,పిండిగా నాగరాజు,దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైతే ‘గోశాల’ పై ఎసిబి విచారణ



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

తిరుమల : టిటిడిలో జరిగిన పలు అవకతవకలపై అవసరమైతే ఎసిబి విచారణ కోరతామని టిటిడి చైర్మన్ అన్నారు. టిటిడి గోశాలలో ఆలిండియా గోసంరక్షణ సంస్థ ప్రధాన కార్యదర్శి, టిటిడి గో సంరక్షణ పూర్వ సభ్యులు కోటి శ్రీధర్‌తో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. టిటిడి గోశాలపై కోర్టుల్లో పిల్స్ దాఖలు చేస్తామని కొంతమంది ఫోన్‌లు చేస్తున్నారని, వారిని ఒకటే కోరుతున్నానని, గత ఐదేళ్ల పాలనలో టిటిడిలో జరిగిన నిధుల స్వాహా, అవకతవకల అంశాలను జోడించి కోర్టుల్లో కేసులు దాఖలు చేస్తే వారికి పూర్తి సహకారం అందిస్తామని చైర్మన్ తెలిపారు. గతంలో పింక్ డైమండ్ మీద కోర్టులో కేసు వేశారని, ఆ కేసు ఏమైందని ప్రశ్నించారు. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చాక టిటిడిలో ఎలాంటి అవినీతి జరుగలేదని తాను హామీ ఇస్తున్నానని చెప్పారు. టిటిడిలో గత పది నెలల్లో ఏమి జరగకపోయినా ఏదో జరిగిపోతున్నట్లు కొంతమంది ఉద్దేశపూర్వకంగా చేస్తున్న గ్లోబల్ ప్రచారం, డైవర్షన్ పాలిటిక్స్ చేయడం సరికాదని సూచించారు. 2023–24 ఏడాదిలో అప్పట్లో టిటిడి గోసంరక్షణ సలహాదారు కోటి శ్రీధర్ చెప్పిన మాటలను చూస్తుంటే , టిటిడి గోశాలలో జరిగిన అవకతవకలపై తమకు తెలిసింది కొంతేనని, ఇంకా చాలా ఉందన్నారు. టిటిడి గోశాల గోవులను ఒంగోలులో అమ్ముకున్నట్లు తెలుస్తోందన్నారు. గతంలో టిటిడి గోశాల సంచాలకులుగా పనిచేసిన డాక్టర్ హరినాథ్‌రెడ్డి టిటిడి గోశాలను సొంత ఎస్టేట్ లాగా భావించి భారీ అవకతవకలకు పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. అంతకుముందు గోవులకు అందుతున్న దాణా, తాగునీరు, పరిశుభ్రత, అవసరమైన వైద్యం వంటి వాటి గురించి గోశాల ఇంఛార్జి డైరెక్టర్ శ్రీనివాసులును అడిగి చైర్మన్ తెలుసుకున్నారు. బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, శాంతా రామ్, నరేష్ కుమార్ పాల్గన్నారు.

# పేదల ఇళ్లపై బుల్డోజర్




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

భీమవరం : విశాఖపట్నం రుషికొండ ప్రాంతంలో ఎకరం 99 పైసలుకు టిసిఎస్ కేటాయించిన ప్రభుత్వం గూడు లేని పేదలపై దౌర్జన్యానికి పాల్పడుతోంది. కాలువ గట్టున్న నివశిస్తున్న వారి ఇళ్లు తొలగించేందుకు అధికార యంత్రాంగం పోలీసు బలగాలను ప్రయోగించింది. తమ ప్రాణాలు పోయిన సరే ఇళ్ల కూల్చివేతను అడ్డుకుంటామని సిపిఎం ఆధ్వర్యంలో పేదలు తెగేసిచెప్పారు. సిపిఎం నేతలను బలవంతంగా అరెస్టు చేసేందుకు ప్రయత్నించడంతో పేదలు ఒక్కసారిగా తిరగబడ్డారు. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో ఓ మహిళ తలకు గాయమవ్వగా, మరో ఏడుగురు అస్వస్థతకు గురయ్యారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుండడంతో పోలీసులు, అధికారులు అక్కడి నుంచి వెనుదిరిగారు. పశ్చిమగోదావరి జిల్లా మండల కేంద్రమైన పాలకోడేరు శివార స్థానిక ఎఎస్ఆర్ నగర్‌లో ఇరిగేషన్ కాలువ గట్టున 1986 నుంచి 130 కుటుంబాలు ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్నాయి. వీరిలో 35 కుటుంబాలకు ప్రభుత్వ లే అవుట్లలో స్థలాన్ని చూపించినప్పటికీ కోర్టు కేసు నడుస్తుండటంతో పేదలకుఆ స్థలాలు ప్రభుత్వం స్వాధీనం చేయలేదు. అయితే అభివృద్ధి, కాలువల ప్రక్షాళన, కాలుష్యం పేరుతో ఇరిగేషన్, పేదల ఇళ్ల తొలగింపునకు ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాల పేరుతో ఎటువంటి ప్రత్యామ్నాయమూ చూపించకుండానే ఇళ్లు తొలగించేందుకు శనివారం ఉదయమే పంచాయతీ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతోపాటు పోలీసులు భారీగా మొహరించారు. మూడు జెసిబిలతో ఇళ్లు తొలగించేందుకు పోలీసు బందోబస్తు నడుమ అధికార యంత్రాంగం ముందుకుకదిలింది. ఈ నేపథ్యంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జక్కంశెట్టి సత్యనారాయణ, మండల కార్యదర్శి శేషపు అశ్రియ్యతోపాటు నిరుపేదలు అడ్డుకునే ప్రయతుం చేశారు.

# పసి ప్రాణమా...పోనీఅంటూ తప్పుడు కథనాన్ని ప్రచురించిన నమస్తే తెలంగాణను బ్యాన్ చేయాలి - ములుగు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్

**ములుగు నివాస్ న్యూస్ ఏప్రిల్ 19**

ధరణి ముసుగులో దొరలు చేసిన భూ అక్రమాల గురించి వెంకటాపూర్ వేదికగా మాట్లాడిన మంత్రి సీతక్క ని టార్గెట్ చేస్తూ దొరల పత్రిక నమస్తే తెలంగాణ తప్పుడు రాతలు రాస్తుంది. దొరలు చేసిన దొంగ పనులకు, భూ దందాలకు భూభారతితో చెక్ పెట్టే సరికి... దాన్ని జీర్ణించుకోలేక కారు కూతలు కూస్తోంది. కాన్పు సమయంలో ఓ శిశువు మరణిస్తే పట్టించుకోకుండా మంత్రులు రోడ్ షో చేశారని నమస్తే తెలంగాణ లో పచ్చి అబద్దాలు రాశారు. శిశువు మరణం తెలిసిన వెంటనే డిస్టిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ నేతృత్వంలో మంత్రి సీతక్క త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. వైద్యుల నిర్లక్ష్యం ఉందని తెలితే సంబంధిత వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబానికి మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. రైతుల కార్యక్రమం ముగిసిన తర్వాత స్వయంగా వచ్చి బాధిత కుటుంబాన్నీ కలిసి పూర్తి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. తన కుమారుడు, కాంగ్రెస్ నాయకుడు సూర్య బాధిత కుటుంబాన్నీ కలిసి అండగా నిలిచారు. ఈ విషయాలను దాచిపెట్టి, కనీస పత్రికా విలువలను పాటించకుండా నమస్తే తెలంగాణ తప్పుడు వార్త ను వండి వార్చింది. వాస్తవాలతో నిమిత్తం లేకుండా కేవలం రాజకీయ పరమైన దురుద్దేశంతోనే సదరు పత్రిక పార్టీ కరపత్రం మాదిరిగా విషం చిమ్ముతుంది. గత పదేళ్ళలో ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులపై దాడులు జరిగినా, చెట్లకు కట్టేసి పోలీసులు కొట్టినా పట్టించుకోని సదరు




పత్రిక శిశువు మరణాన్ని రాజకీయం చేయడం ఏ రకమైన జర్నలిస్టు విలువలు..? పదేళ్ల కేసీఆర్ పాలనలో గిరిజనులు విష జ్వరాలు వచ్చి చనిపోతే ఒక్క వార్త కూడా రాయని ఈ పత్రిక ప్రసవ సమయంలో మరణాన్ని మంత్రులకు అంటగట్టడం ద్వంద్వ నీతి కాదా..? నీలోఫర్ లో శిశువుల మరణాల గురించి, పదుల సంఖ్యలో నవజాత శిశువులను నిర్లర్ధ్యంతో పొట్టన పెట్టుకున్న కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యం గురించి ఒక్క లైన్ వార్త కూడా రాయని పత్రిక ములుగు చిన్నారి గురించి మొసలి కన్నీరు కార్చడం ఫక్తు రాజకీయమే. ఏపీ వాహనమా.. వేసేయి పన్ను" అని 2014లో ఆంధ్రజ్యోతిలో ఒక కథనం వస్తే దాన్ని పట్టుకొని ఆంధ్రజ్యోతిని గత ప్రభుత్వం బ్యాన్ చేసింది. అదే విధంగా "పసి ప్రాణమా.. పోనీ" అంటూ తప్పుడు కథనాన్ని రాసిన నమస్తే తెలంగాణను బ్యాన్ చేయాలి.

# కమలానికి ఓటు వేయకపోతే కుక్కలు, పిల్లులుగా పుడతారు బీజేపీ ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 19**

మధ్యప్రదేశ్ మాజీ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే ఉషా ఠాకూర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హసల్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ఓ బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ. ఓట్లు అమ్ముకోవడం పెద్ద పాపమని హెచ్చరించారు. బీజేపీకి ఓట్లు వేయకుండా నోటుకో, లిక్కర్ బాటిల్‌కో, ఓ చీరకో ఓటు అమ్మకోవడం పాపం అన్నారు. అలాంటి వాళ్లంతా వచ్చే జన్మలో గొర్రెలుగా, ఒంటెలుగా,కుక్కలుగా పిల్లులుగా పుడతారని అన్నారు. ఇది మైండ్‌లో పెట్టుకొని దేశ సంప్రదాయాలు, సంస్కృతి గురించి మాట్లాడే బీజేపీకి మాత్రమే ఓటు వేయాలని అన్నారు.

ఇక్కడితో ఆగిపోని ఉషా ఠాకూర్.

దేవుడితో నిత్యం మాట్లాడుతున్నట్టు చెప్పుకొచ్చారు. "నేను దేవుడితో నేరుగా మాట్లాడతాను. ఇది బాగా అర్థం చేసుకోండి.



ప్రతి నెల వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజల ఖాతాల్లో వేల రూపాయలు పడుతున్నాయి. వీటిని కాదని ఐదు వందలకో వెయ్యిరూపాయలకో మీ ఓటు అమ్ముకుంటే సిగ్గుచేటు అని ఘాటుగా మాట్లాడారు.

# సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించిన 87 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు

**గాజువాక, నివాస్ న్యూస్ ఏప్రిల్ 19**

మహావిశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) 87వ వార్డు పరిధిలో గల కణితి శెట్టి బలిజ వీధి లోగల శ్రీ రదాలమ్మ శెట్టి బలిజి సేవా సంఘం ఆధ్వర్యంలో గౌతు లచ్చన్న17వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక మొదటి శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య పాల్గొని గౌతమ్ లచ్చన్న గారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు వారు మాట్లాడుతూ ఆగస్టు 16– 19 09 తేదీన ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఆనాటి గంజాం జిల్లా బారువ గ్రామంలో జన్మించారు ఎనిమిదో తరగతి వరకు చదివి తర్వాత శ్రీకాకుళం లో మెట్రిక్యులేషన్ చదువుతుండగా గాంధీజీ పిలుపుమేరకు విదేశీ వస్తువులు ఉప్పు సత్యాగ్రహం లో పాల్గొని చురుకైన పాత్ర పోషించారు ఉప్పు సత్యాగ్రహం సమయంలో అరెస్టై టెక్కలి బరంపురంలో జైల్లో మూడు సంవత్సరాలు అనుభవించారు 1932 శాసన ఉల్లంఘన ఉద్యమంలో పాల్గొని ఐదు నెలలు రాజమండ్రి జైల్లో ఉన్నారు గాంధీజీ పిలుపుమేరకు హరిజన సంఘాల ఏర్పాటు చేసి హరిజన యాత్రలు రక్షణ చేపెట్టారు అంటరానితనాన్ని దూరం చేసేందుకు ఆలయాల్లో ప్రవేశం చేయించారు రాత్రిపూట గడులు నిర్వహించి బడుగు బలహీన వర్గాలకు విద్యను నేర్పించారు అలాంటి మహానుభావుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న అని ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు 87వ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ప్రగడ వేణుబాబు ,ముద్దపు దామోదర్ ,దుగ్గపు దానప్పలు , వార్డు ప్రధాన కార్యదర్శి బోండా గోవిందరాజులు, కర్రీ నాగేశ్వరరావు, ఈ సోమనాయుడు, శ్రీపాన బుజ్జి, బడ్డ తాత, రగాలమ్మ శెట్టిబలి సేవా సంఘం పోతల కృష్ణ అంగటి నూకరాజు గెద్దాడ



రాంబాబు గెద్దాడ ఈశ్వరరావు గెద్దాడ అప్పారావు గెద్దాడ అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో గడ్డి మందు తాగిన భార్యాభర్తలు



**నుగూరు వెంకటాపురం నివాస్ న్యూస్ ఏప్రిల్ 19**

ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండల కేంద్రంలో గల గ్రామ చెందిన దానవైపేట గ్రామ వాస్తవ్యులు.



అట్టం రవి. అట్టం ఇందు. భార్యాభర్తలు వీరిద్దరూ కుటుంబ కలహాలతో పొలానికి వేసే గడ్డి మందు తాగిన వైనం వీరికి ఇద్దరు అమ్మాయిలు వెఃకటాపురం ప్రభుత్వాసుపత్రిలో.. చికిత్స పొందుతున్నారు. ఆరోగ్యం పరిస్థితి విషమంగానే ఉందని డాక్టర్లు తేల్చి నారు డాక్టర్ పై ఆసుపత్రి రిఫర్ చేశారు వెంకటాపురం ప్రభుత్వాసుపత్రిలో కావలసిన సౌకర్యాలు (వెంటిలేటర్) లే నందున, డాక్టర్ చెప్పడం జరిగింది. కుటుంబ క లహాలు మూలంగా విష ప్రయోగం చేసుకోవడం జరిగింది అని తెలియజేసినారు

# ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కమిషనర్ పి శ్రీధర్




నివాస్ న్యూస్ ప్రతినిధి పిడుగురాళ్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం లో భాగంగా19/ 4 /2025 నమన పిడుగురాళ్ల పట్టణంలో పరిసరాల పరిశుభ్రత కోసం పురపాలక సంఘం నిరంతరం కృషి చేస్తుంది. ఈనెల మూడవ శనివారానికి సంబంధించిన కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల తొలగింపు పై ప్రత్యేక శ్రద్ధ పెట్టబడుతుంది. ఈ సందర్భంగా ఇళ్లల్లో ఉన్న పాడైన టీవీలు, సెల్ ఫోన్లు, మిక్సీలు, చార్జర్లు ఇతర ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించడానికి పురపాలక సంఘం సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది ఇళ్ల వద్దకు . వెళ్లి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించడం జరిగింది అంతేకాకుండా గవర్నమెంట్ ఆఫీసులు ప్రైవేట్ ఆఫీసుల్లో కూడా ఈ వ్యర్థాలను సేకరించడం జరిగింది ప్రతి వార్డుల్లోనూ ర్యాలీలు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో . భారీ ఎత్తున ప్రజలు ప్రజా ప్రతినిధులు మెప్మా సిబ్బంది సచివాలయం సిబ్బంది మున్సిపల్ సిబ్బంది అందరూ కూడా పాల్గొనడం జరిగింది ఇట్లు మున్సిపల్ కమిషనర్ పిడుగురాళ్ల పురపాలక సంఘం

# సీఎం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి 20 4 2025 ఆదివారం ఉదయం 9. 30 గంటలకు నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు, అమరావతి సృష్టికర్త, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు, కావలి నియోజకవర్గ శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సూచనలు మేరకు కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడును, తదుపరి 10:30 కు కావలి ఏరియా హాస్పిటల్ నందు పండ్లు మరియు రొట్టెలు పంపిణీ కార్యక్రమం జరుగును. తదుపరి మధ్యాహ్నం 12 గంటలకు ఐకాన్ కూడలి వద్ద గల అన్నా క్యాంటీన్ నందు ఉచిత అన్నదాన కార్యక్రమం జరుగును. సాయంత్రం 7 గంటలకు ఐ లవ్ కావలి సెల్ఫీ పాయింట్ వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం జరుగును. కావున ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, జనసేన, బిజెపి, నాయకులకు, కార్యకర్తలకు, చంద్రబాబు నాయుడు అభిమానులకు తెలియచేస్తున్నట్లు చెప్పారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ అమరావతి కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి పల్నాడు జిల్లా అమరావతి మ్యూజియం సెంటర్ నుంచి గాంధీ విగ్రహం వరకు జరిగిన ర్యాలీలో పాల్గొని స్థానికులతో కలిసి చీపురుతో పరిసరాలను శుభ్రం చేసిన ఎమ్మెల్యే స్వచ్ఛ అమరావతి ప్రతిజ్ఞ చేసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పరిశుభ్రమైన వాతావరణం కోసం ఆరోగ్యం కోసం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ అమరావతి కార్యక్రమాన్ని నిర్వహించి పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పిన ఎమ్మెల్యే 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారు చేపట్టిన విజన్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్న ఎమ్మెల్యే. నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో పరిశుభ్రతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్న ఎమ్మెల్యే గతంలో అమరావతి రోడ్లు మొత్తం కూడా పరిశుభ్రంగాఉండేవనిఇంకామెరుగుపరిచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్న ఎమ్మెల్యే అమరావతిని టెంపుల్ టౌన్ హెరిటేజ్ టౌన్ గా తయారు చేయడం కోసం ప్రణాళిక సిద్ధం చేశామన్నఎమ్మెల్యేకార్యక్రమంలో పాల్గొన్న ఎండిఓ పార్వతి గారు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది విష్ణు మరియు మండల నాయకులు. పాల్గొన్నారు

# ఘనంగా ప్రారంభమైన మెగా రక్తదాన శిబిరం



కోవూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 19 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరులో నెల్లూరు పార్లమెంటు సభ్యులు, ప్రియతమ నేత వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని గొలగముడికి పోయే దారిలో ఉన్న విపిఆర్ కన్వెన్షన్ సెంటర్లో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం ఘనంగా ప్రారంభమైంది. పలువురు ముఖ్య నేతలు, నాయకులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. నేతలు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీ రెడ్డి, కృపాకర్ రెడ్డి, వీరేంద్ర నాయుడు, చెముకుల కృష్ణ చైతన్య, ఇతర ముఖ్య నేతలు రక్తదానం చేశారు. ఈ శిబిరంలో పాల్గొనేందుకు యువత భారీగా చేరుకుంటున్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ ఏర్పాట్లు చేశారు.

# బెల్ట్ షాపు నిర్వాహకులు బైండోవర్



అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 19: అయినవిల్లి మండలం లో ఇద్దరు పాత బెల్టు షాపు నిర్వాహకులు అయిన 1). బధ్రి రాజేష్ వీరవల్లి పాలెం గ్రామము, 2). రాయి రాజేష్, విలాస గ్రామము, అను ఇద్దరు పాత బెల్టు షాపు నిర్వాహకులు అయిన వీరిని అయినవిల్లి మండల ఎగ్జిక్యూటివ్ మ్యాజిస్ట్రేట్ వారి ఎదుట హాజరు పరిచి సెక్షన్ 129బి ఎన్ ఎన్ ఎస్ యాక్ట్ ప్రకారం బైండోవర్ చేసినట్లుగా అమలాపురం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వి టి వి వి సత్యనారాయణ తెలిపారు. సదరు బెల్ట్ షాపు నిర్వాహకులకు తాసిల్దార్ వారు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు షూరిటీ విధించినట్లు తెలిపారు.

# ప్రైవేటు పాఠశాలలో పేద విద్యార్థులకు 25 శాతం ఫ్రీ సీట్లు



అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 19 :కోనసీమ జిల్లాలో ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ షలీమ్ భాష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. 2025 – 26 విద్యా సంవత్సరానికి ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు కేటాయించేందుకు విడుదలైన నోటిఫికేషన్ ప్రకారం ముందుగా ఈ నెల 19 నుంచి 26 వరకు సీఎస్ఈ వెబ్ పోర్టల్లో ప్రైవేట్ అన్ఎయిడెడ్ పాఠశాలల మేనేజ్మెంట్లు విధిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉందన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతిలో అర్హులైన చిన్నారులు ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుకునే అవకాశం కల్పించేందుకు విడుదలైన నోటిఫికేషన్ అర్హులైన పేద విద్యార్థులకు చక్కని అవకాశమన్నారు. ప్రైవేట్, ఆన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఐబీ/ఐసీఎస్ఈ / సీబీఎస్ఈ/ స్టేట్ సిలబస్ అమలవుతున్న పాఠశాలల్లో 25 శాతం సీట్లు కేటాయించాల్సి ఉందన్నారు. ప్రైవేట్/అన్ ఎయిడెడ్ పాఠశాలలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ నెల 28 నుంచి మే 15వ తేదీ వరకు అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు సీ ఎస్ ఈ.ఏ పీ.జీవోవీ.ఇన్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునే సమయంలో వారి నివాసానికి ఒక కిలోమీటరు పరిధిలోని వివిధ పాఠశాలలను ఎంపిక చేసుకునే వీలుందన్నారు. ఒక కిలోమీటరు పరిధిలో వారు కోరుకున్న పాఠశాలలు లేకుంటే మూడు కిలోమీటర్ల పరిధిలో ఎంపిక చేసుకోవాలన్నారు. డిజ్ అడ్వాన్టేజ్ గ్రూపులైన అనాథలు, హెచ్ఐవీ ఎఫెక్టెడ్, దివ్యాంగుల వారికి ఐదు శాతం, ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు నాలుగు శాతం, బీసీలు, మైనార్టీలు, ఇతరులకు ఆరు శాతం సీట్లు కేటాయిస్తారన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.20లక్షలు, పట్టణ ప్రాంతాల వారు రూ.1.44 లక్షల ఆదాయానికి మించి ఉండకూడదన్నారు. ఆసక్తి ఉన్న అర్హులైన వారికి దరఖాస్తు విషయంలో గ్రామ సచివాలయాల్లోని వెల్ఫేర్ అసిస్టెంట్లు సహాయం చేస్తారన్నారు. అలాగే మండల విద్యాశాఖ కార్యాలయాల్లో దీనికి సంబంధించి హెల్ప్ డెస్క్ ఉందని, మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు సమగ్ర శిక్షా ఆల్టర్నేటివ్ స్కూల్స్ కోఆర్డినేటర్ డి.రమేష్ బాబు 85550 93096 నంబరును సంప్రదించాలన్నారు. ఏప్రిల్19%–%26, సీఎస్ఈ వెబ్ పోర్టల్లో ప్రైవేట్ అన్ఎ యిడెడ్ పాఠశాలల రిజిస్ట్రేషన్, చేసుకోవాలన్నారు.

ఏప్రిల్ 28%–% మే15 విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుందని, మే 16%–%20 విద్యార్థుల అర్హత నిర్ధారణ ఉంటుందని మే 21 %–%24 లాటరీ ద్వారా మొదటి విడత జాబితా ప్రకటన, జూన్ 2 విద్యార్థుల రిజిస్ట్రేషన్ నిర్ధారణ, జూన్ 6 లాటరీ ద్వారా రెండో విడత జాబితా ప్రకటన, ఉంటుందని జూన్ 12 రెండో విడత విద్యార్థుల చేరికల నిర్ధారణ అవుతుందన్నారు.

# నీళ్ల కోసం ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు




కొడవలూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 19 శ్రీ పొట్టి శ్రీరాములునెల్లూరు జిల్లా కొడవలూరు మండలం పాత వంగల్లు పంచాయతీ ఉన్న వడ్డీ పాలెం గ్రామంలో త్రాగునీటికి కోసం కష్టాలు తాగునీటి సమస్యపై రెండు రోజులుగా దాహార్తి కష్టాలు అనుభవిస్తున్న గ్రామస్తులుకాలిపోయిన మోటార్లకు మరమ్మత్తులు చేయని అధికారులు గ్రామంలోని 150 కుటుంబాలకు అందని త్రాగునీరు అష్ట కష్టాలతో పక్క గ్రామానికి వెళ్లి బిందెలతో నీళ్లు తెచ్చుకొంటున్న గ్రామస్తులు గ్రామస్తులు ఫిర్యాదు పై అటువైపు కన్నీటి చూడని అధికారులు తక్షణమే త్రాగునీరు అందించాలని రోడ్ఎక్కి నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

# గౌతు లచ్చన్న కు ఘన నివాళులు అర్పించిన టీడీపీ శ్రేణులు



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సర్దార్ గౌతు లచ్చన్న 20వ వర్ధంతిని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారి ఆదేశాల మేరకు కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. కావలి పట్టణం మాగుంట పార్వతమ్మ రోడ్డుపై గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గౌతు లచ్చన్న అనుక్షణం పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసారని, బీసీల అభివృద్ధి కోసం తహ తహలాడే అటువంటి నాయకులను ఎల్లప్పుడూ స్మరించుకోవాలన్నారు. గౌతు లచ్చన్న వంటి గొప్పనేతను స్మరించుకునే అవకాశం రావడం గర్వకారణమన్నారు. ఆయన కుటుంబం తర తరాలుగా ప్రజాజీవితంలో కొనసాగుతుండటం, పేదలకు గొప్ప కార్యక్రమాలు చేయడం పట్ల కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడానికి కృషిచేస్తామన్నారు. కార్మిక, రైతు ఉద్యమాల్లో గౌతు లచ్చన్న కీలక పాత్ర పోషించారని కార్మికులకు అండగా నిలబడ్డారన్నారు. ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో కావలి టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, పట్టణ మహిళ అధ్యక్షురాలు అర్షియా బేగం, నాయుడు రాం ప్రసాద్, పాల్గొన్నారు

# కాట్సన్ మ్యాట్రెస్ గోడ పత్రిక ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి కాట్సన్ మ్యాట్రెస్ గోడ పత్రిక ను కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ , నార్నె శ్రీనివాసరావు లతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆరెక పూడి గాంధీ మాట్లాడుతూ కాట్సన్ మ్యాట్రెస్ అనేది 100% సేంద్రీయ సహజ లాటెక్స్తో తయారైన మ్యాట్రెస్, ఇది మోకాళ్ల నొప్పులు మరియు వెన్ను నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది ఆరోగ్యకరమైన, సౌకర్యవంతమైన నిద్రను అందించేందుకు రూపొందించబడింది. అని పచ్చడి చైర్మన్ గాంధీ తెలియచేసారు. మరిన్ని వివరాల కోసం www.kotsonmattress.com వెబ్సైట్ను సందర్శించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి , గణేష్ ముదిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాలను అందజేసిన సివి రామన్ డైరెక్టర్




అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 19 :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా శనివారం ఎలక్ట్రానిక్ వేస్ట్ కలెక్షన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక సర్ సివి రామన్ పాఠశాల డైరెక్టర్ రవణం వేణుగోపాలరావు అమలాపురం మున్సిపాలిటీ 25 వ వార్డు సెక్రటరీ కుమార స్వామి కి విద్యార్థులు సేకరించిన ఎలక్ట్రానిక్ వేస్ట్ ను అందజేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.

# తిరుచానూరులో అగ్నిప్రమాదం



తిరుపతి :నివాస్ న్యూస్ ప్రతినిధి తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయ సమీపంలో శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. 3వ నెంబర్ గేటు వద్ద వంటశాల గది నుండి వచ్చే నెయ్యి, నూనె వ్యర్థ పదార్థాలకు నిప్పు అంటుకుని మంటలు చెలరేగాయి.

# ముకుంద జ్యువెలర్స్ షో రూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని గంగారాం లో నూతనంగా ఏర్పాటు చేసిన ముకుంద జ్యువెలర్స్ షో రూమ్ ను ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో తో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ గంగారాం లో ముకుంద జ్యువెలర్స్ షో రూమ్ ను ఏర్పాటు చేయడం అభినందనియమని , ప్రజలకు కావాల్సిన అన్ని రకాల నగలు అందుబాటులో సరమైన ధరలకు లభించడం సంతోషకరమైన విషయం అని, వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు నగలు లభించడం గొప్ప విషయం అని, వినియోగదారులు దేవుళ్ళతో సమానము కావున వారి అభిరుచికి తగ్గట్టు వారి మన్ననలు పొంది జ్యువెలర్స్ రంగంలో దినదినాభివృద్ధి చెంది మార్కెట్ లో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని నిర్వాహకులను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అభిలాషించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎండి ఇబ్రహీం, నరేందర్ బల్లా తదితరులు పాల్గొన్నారు.

# జీవచ్ఛవంలా మారిన ఎదిగొచ్చిన కొడుకు

## ప్రమాదంలో గాయపడి నాలుగేళ్లుగా మంచానికే పరిమితం ప్రభుత్వం, దాతల సాయానికి ఎదురుచూపులు



ఆనందపురం :నివాస్ న్యూస్ ప్రతినిధినాలుగేళ్ల క్రితం వరకు అందరిలాగానే ఆడుతూ, పాడుతూ తిరుగుతూ, ఇంటర్ వరకు చదువుకున్న ఆ యువకుడు అనుకోని ప్రమాదంలో నడుము, కాళ్లు చచ్చుబడిపోయి జీవచ్ఛవంలా మారి మంచానికే పరిమితమయ్యాడు. రెక్కాడితేగాని డొక్క నిండని నిరుపేద కుటుంబంలోని ఏకైక కుమారుడు అందొచ్చి, ఆదుకుంటాడని భావిస్తే, ఇలా అవిటివాడు కావడంతో ఆ తల్లి వేదన అంతాఇంతా కాదు. ప్రభుత్వం, దాతలెవరైనా ఆదుకుని తనకు ఆసరాగా నిలవాలని బాధిత యువకుడు వేడుకుంటున్నాడు. వివరాలివి. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉద్దండపురం గ్రామానికి చెందిన కుర్ర నాగేశ్వరరావు, నాగలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. ఇంటిపెద్దదిక్కు కష్టంపైనే కుటుంబపోషణ సాగుతున్న పరిస్థితుల్లో పదేళ్ల క్రితం నాగేశ్వరరావు అకాలమరణంలో ఆ కుటుంబం దిక్కులేనిదైంది. స్థానికంగా కూలి పనులు చేస్తూ పిల్లలను పోషిస్తున్న నాగలక్ష్మి, తర్వాత మండలంలోని నేలతేరు కస్తూర్బా గాంధీ పాఠశాలలో కుక్‌గా చేరింది. వచ్చిన కాస్తో, కూస్తో సంపాదనతో అష్ట కష్టాలు పడి కుమార్తెలు శాంతికుమారి, గీతాలక్ష్మిల పెళ్లిచేసింది. కొడుకు మోహన్‌కృష్ణ (23) ఇంటర్మీడియట్ పూర్తి చేసి డిగ్రీ చదవడానికి ప్రయత్నాలు చేస్తుండగా, 2021 మే నెలలో స్నేహితులతో సరదాగా తాటి చెట్టు ఎక్కి, చెట్టు పైనుంచి కిందన పడడంతో నడుము రెండు కాళ్లు, చచ్చుబడిపోయాయి. అప్పటివరకు కష్టాల్లోనైనా సాఫీగా సాగుతున్న ఆ కుటుంబం ఒక్కసారిగా భారీ కుదుపునకు గురైంది.అందొచ్చిన కొడుకు మంచానపడడంతో అందినచోట అప్పులు చేసి చికిత్స చేసింది. రోజుకు రూ.800 చొప్పున వెచ్చించి ఫిజియోథెరపీ కూడా చేసినా, మోహనకృష్ణ ఆరోగ్యం బాగుపడకపోగా, వీల్‌చైర్‌కు పరిమితమైపోయాడు. ఆటపాటల్లో ఎంతో చలాకీగా ఉండే మోహన్‌కృష్ణ చదువుకునేరోజుల్లో ఉన్న ఆసక్తితో కంప్యూటర్ డిజైనింగ్ నేర్చుకున్నాడు. తాను మంచం పట్టిన తర్వాత ప్రభుత్వపరంగా ఎటువంటి సాయం అందలేదని మోహనకృష్ణ వాపోతున్నాడు. అధికారులు స్పందించి తనకు పింఛను మంజూరు చేయాలని కోరుతున్నాడు. తాను డిజైనింగ్ నేర్చుకున్న నేపథ్యంలో ప్రభుత్వం, ఏదైనా ప్రైవేటు సంస్థలు తనకు వర్క్ ఫ్రం హెూం ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరుతున్నాడు. 9948876619 నంబర్‌కు సంప్రదించి, తనను ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

# ఈ.ఎమ్.డి.పి ప్రాజెక్టులో పాలగుమ్మి విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక



అమలాపురం రూరల్ (కోనసీమ)నివాస్ న్యూస్ ప్రతినిధి : ఈ.ఎమ్.డి.పి వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ ఉన్నత పాఠశాల రామచంద్రపురం లో ఇటీవల జరిగిన జిల్లాస్థాయి ఈ.ఎమ్.డి.పి ఎక్స్ పో లో అమలాపురం మండలం పాలగుమ్మి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి ఎక్స్ పో కు ఎంపి కయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుంట్రు వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరు వరుసగా 3సార్లు జిల్లా స్థాయికి ఎంపికయ్యి హ్యాట్రిక్ సాధించి వరుసగా 2వసారి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. కాలవలో దొరికే గుర్రపు డెక్కలతో వివిధ రకాల కళాకృతులు తయారు చేయడం, వాటితో కంపోస్టు తయారు చేసి సేంద్రియ పద్ధతులతో మంచి ఫలదాయం కాయించడం, పర్యావరణం కలుషితం కాకుండా కాపాడడం వంటి ప్రాజెక్ట్ ను వీరు తయారు చేశారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా గైడ్ టీచర్ ఏ.బి చంద్రావతి, ఎస్. ఏ (బి.ఎస్ ), విద్యార్థులు ఏ.ఎస్.ఎల్. వి. నాగేశ్వరరావు (9వ తరగతి), సిహెచ్. వెంకట రామ తేజ(9వ తరగతి)లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. అలాగే గ్రామ సర్పంచ్‌కుడిపూడి రామలక్ష్మి,ఎంపీటీసీ పాలగుమ్మి విజయ, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ కాట్రు మురళీకృష్ణమోహన్, కమిటీ సభ్యులు తదితరులు వీరిని అభినందించారు.

# ఎలక్ట్రానిక్ వేస్ట్ తో పర్యావరణానికి ముప్పు

ఆలమూరు (కోనసీమ) :నివాస్ న్యూస్ ప్రతినిధి మన నివాస పరిసరాలలో మనం వినియోగించిన తర్వాత పనికిరాని వ్యర్థాలుగా మారిన ఎలక్ట్రానిక్ వేస్ట్ పరికరాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని వాటిని వేస్ట్ యార్డ్ కు తరలించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఇంచార్జ్ డిఎల్పిఓ, ఎంపీడీవో ఏ.రాజు, తాహాసిల్దార్ కె.జె.ప్రకాష్ బాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం వారి ఆధ్వర్యంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద "సాసా" కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు తమ సిబ్బందితో కలిసి హాజరై స్వచ్ఛ ఆంధ్ర స్ఫూర్తితో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ కార్యాలయాల్లో కంప్యూటర్లు వాడకంలో పాడై వ్యర్థాలుగా మిగిలిన ఎలక్ట్రానిక్ పరికరాలను కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కియోస్కోలలో అందించాలన్నారు. నిరుపయోగంగా ఉండే ఎలెక్ట్రానిక్ ఉపకరణాలు రేడియేషన్ వెదజల్లడం వలన పర్యావరణానికి ఎంతో కీడు కలుగ చేస్తాయన్న సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరికీ స్వచ్ఛందంగా కలగాలని, అదే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ సరోజినీ కుమారి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పి.పద్మ, గఅహ నిర్మాణ శాఖ ఏఈ డి.శ్రీనివాస్, మండల పరిషత్ ఏవో మెహర్ ప్రకాష్, సబ్ రిజిస్ట్రార్ సీనియర్ అసిస్టెంట్ విశ్వ ప్రసాద్, ఏపిఎం ధనరాజు, ఏపీవో అరుణకుమారి, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# అందమైన గులాబీలా మృణాల్ మెరుపులు




గులాబీల మధ్య నవ్వుతూ.. మృణాల్ ఠాకూర్ తన లేటెస్ట్ ఫోటోషూట్‌లో వసంతాన్ని స్వాగతించేసింది. గులాబీల మధ్య నవ్వుతూ.. మృణాల్ ఠాకూర్ తన లేటెస్ట్ ఫోటోషూట్‌లో వసంతాన్ని స్వాగతించేసింది. కోస్మోపాలిటన్ మ్యాగజైన్ కోసం ఆమె చేసిన ఈ ఫోటోషూట్ ఎంతో బ్యూటీఫుల్ గా ఉంది. పూలతో ముడిపడిన రంగుల దుస్తులు మరింత అందంగా హైలెట్ అయ్యాయి. పింక్, గ్రీన్, క్రీమ్ రంగుల్లో ఉండే డ్రెస్సులతో ఆమె వేసిన పోజులు మనసును తాకేలా ఉన్నాయి. ఈ ఫోటోలు ఆమెలోని ఫెమినిన్ గ్లామర్‌తో పాటు ఇంటెన్సిటీని కూడా చూపిస్తున్నాయి. తెలుగు ప్రేక్షకులకు 'సీతారామం' చిత్రంతో చాలా దగ్గరైన మృణాల్.. ఆ తర్వాత 'హాయ్ నన్న' లాంటి సినిమా ద్వారా మంచి గుర్తింపు పొందింది. తక్కువ సమయంలోనే దక్షిణాది పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంది. నటనలో ఆమె చూపించిన హావభావాలను ఇప్పటికే అన్ని వర్గాల ఆడియెన్స్ మెచ్చుకుంటారు. అదే అనుభూతిని ఈ ఫోటోల్లో కూడా పలికిస్తోంది. ఇక ఈ ఫోటోషూట్‌కు 'బ్లూమింగ్ ఇన్‌టు ఏ న్యూ సీజన్' అనే క్యాప్షన్ పెట్టిన మృణాల్.. వసంతాన్ని, కొత్త ప్రారంభం అంటూ అందమైన వివరణ ఇచ్చింది. ఫొటోషూట్ కోసం ఆమె ఫ్లవర్ ఆర్ట్‌ని పటిష్టంగా ఉపయోగించిన విధానం, బ్యాక్‌డ్రాప్ డిజైన్ వరకు అన్నీ ప్రత్యేకంగా నిలిచాయి. మొత్తానికి మృణాల్ ఠాకూర్ తన ఫోటోషూట్‌తో మరోసారి ఎంతగానో ఎట్రాక్ట్ చేసింది. ఇక ఆమె సినిమాల విషయానికి వస్తే.. మంచి విజయాలు వచ్చిన తరువాత కూడా అమ్మడు తొందర పడకుండా నెమ్మదిగా కంటెంట్ ఉన్న సినిమాలను సెలెక్ట్ చేసుకుంటోంది. ప్రస్తుతం బాలీవుడ్ లో సన్ ఆఫ్ సర్దార్ 2, పూజా మేరీ జాన్ లాంటి సినిమాల్లో నటిస్తోంది. అలాగే తెలుగులో అడివి శేష్ డెకాయిట్ లో కూడా ఆమె హీరోయిన్ గా నటిస్తోంది.

# బీచ్‌లో అందాల బికినీ శిల్పం



తాజాగా మరోసారి అంతా షాక్ అయ్యే విధంగా బికినీ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వేదిక వార్తల్లో నిలిచింది. రెండు దశాబ్దాల క్రితం తమిళ్ మూవీ 'మద్రాసి' సినిమాతో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ వేదిక. ఇండస్ట్రీలో అడుగు పెట్టి సుదీర్ఘ కాలం అయినా, నాలుగు పదుల వయసుకు చేరువ అయినా కూడా వేదిక అందం ఏమాత్రం తగ్గలేదు. ఈమధ్య కాలంలో వేదిక సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. కెరీర్ మొదటి నుంచి అందంగా, గ్లామర్ గా కనిపిస్తూ వస్తున్న వేదిక ఇప్పుడు కూడా ఏమాత్రం తగ్గకుండా అందంగా కనిపిస్తూ సోషల్ మీడియాలో నెటిజన్స్‌ను కవ్విస్తోంది. తాజాగా మరోసారి అంతా షాక్ అయ్యే విధంగా బికినీ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వేదిక వార్తల్లో నిలిచింది. ప్రీ రిలీజ్ ఈవెంట్ బిగ్ ట్విస్ట్! తెలుగులో 2007లో నందమూరి కళ్యాణ్ రామ్‌తో కలిసి 'విజయదశమి' సినిమాతో అడుగు పెట్టిన వేదిక ఆ తర్వాత చాలా తెలుగు సినిమాల్లో నటించింది. కానీ ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కలేదు. తెలుగులో ఈమె బాలకృష్ణకు జోడీగా రూలర్ సినిమాలో నటించి మెప్పించింది. ఆ తర్వాత బంగార్రాజు సినిమాలో ముఖ్య పాత్రలో నటించడం ద్వారా మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. తెలుగులో ఈమె గత ఏడాది రజాకార్, ఫియర్ సినిమాల్లో నటించి మెప్పించింది. గత ఏడాదిలోనే ఒక తమిళ్ సినిమాను కూడా చేయడం ద్వారా గత ఏడాది బిజీ బిజీగా ఉంది. ఈ ఏడాది రెండు లేదా మూడు సినిమాలతో ఈ అమ్మడు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే గన అనే కన్నడ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇదే ఏడాదిలో మరో రెండు సినిమాలతో వేదిక ప్రేక్షకుల ముందుకు వస్తుందని తెలుస్తోంది. సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 4.2 మిలియన్ ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న వేదిక రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇప్పటికే చాలా సార్లు బికినీ ఫోటోలను షేర్ చేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు మరోసారి టూ పీస్ బికినీతో బీచ్‌లో ఫోటోలకు ఫోజ్ ఇచ్చి అందాల శిల్పమా అంటూ అంతా ఆశ్చర్య పోయే విధంగా ఫోటోలకు ఫోజ్ ఇచ్చి ఇలాంటి అందమైన ఫోటోలను షేర్ చేయడం వల్లే వేదిక కి ఇంకా వరుసగా ఆఫర్లు వస్తున్నాయి. అయితే స్టార్ హీరోల సినిమాలో నటించకున్నా ఈ స్థాయిలో పాపులారిటీ దక్కించుకుని, ఎక్కువ సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకోవడం ఈమెకు మాత్రమే చెల్లిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కెరీర్ ఆరంభంలో మోడలింగ్ చేసిన ఈమె ప్రముఖ కంపెనీకి చెందిన యాడ్స్‌లో నటించడం ద్వారా గుర్తింపు దక్కించుకుని సినిమాల్లో ఆఫర్లు సొంతం చేసుకుంది. పలు అవార్డులను రివార్డులను, రికార్డ్‌లను సొంతం చేసుకున్న వేదిక ముందు ముందు అయినా తన అందంకు తగ్గ స్థాయిలో ఆఫర్లను సొంతం చేసుకుంటుందేమో చూడాలి

# చక్కనమ్మల స్నేహం అలా కుదిరింది!

బాలీవుడ్ యువనాయికలు సారా అలీఖాన్- జాన్వీ కపూర్ ల మధ్య స్నేహం అభిమానులకు కొత్తేమీ కాదు. ఈ జోడీ తరచుగా వెకేషన్ స్పాట్స్ నుంచి ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటారు. ఇటీవలే ఆ ఇద్దరూ కలిసి కేదార్ నాథ్ ఆలయాన్ని సందర్శించినప్పటి ఫోటోలు వైరల్ అయ్యాయి. సారా అలీ ఖాన్ - జాన్వీ కేదార్ నాథ్ ఆలయాన్ని సందర్శించిన ఫోటోలను అభిమాన సంఘాలు పోస్ట్ చేయగా వాటిలో ఇద్దరూ శివుడిని ప్రార్థిస్తూ కనిపించారు. అంతకుముందు కూడా వీరిద్దరూ రణవీర్ సింగ్ 'ది బిగ్ పిక్చర్' అనే టీవీ షోలో కనిపించారు. తమ మధ్య స్నేహం గురించి మాట్లాడారు. ఎపిసోడ్ సమయంలో రణవీర్- జాన్వీ -సారాలను వారి స్నేహం (స్నేహితులు) గురించి ఎక్కువగా అడిగాడు. నిజానికి ఆ ఇద్దరికీ కామన్ ఫ్రెండ్స్ ఉన్నారు. కాలక్రమంలో స్నేహం కుదిరింది. జాన్వీ అందించిన వివరాల ప్రకారం.. ఆ ఇద్దరికీ చిన్నప్పటి నుంచి పరిచయం ఉంది. నేను సారాను ఒక అవార్డు ఫంక్షన్ లో మొదటిసారి కలిశాను.

నివాస్ న్యూస్ సినిమా

# ఎర్ర చీర కట్టులో సంయుక్త



రెగ్యులర్‌గా సోషల్ మీడియా ద్వారా ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సంయుక్త మీనన్ తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. మలయాళ సినిమా పాప్‌కార్న్‌తో దాదాపు దశాబ్ద కాలం క్రితం సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ సంయుక్త మీనన్. వరుసగా మలయాళ సినిమాలు చేస్తూ వచ్చిన ఈమెకు 2018లో కలరి అనే తమిళ సినిమాలో నటించే అవకాశం దక్కింది. అత్యధిక మలయాళ సినిమాల్లో నటించిన సంయుక్త మీనన్ ఆ తర్వాత తమిళ్‌లో ఎక్కువ సినిమాల్లో నటించింది. ఈ అమ్మడు తెలుగు ప్రేక్షకులకు కూడా పలు సినిమాలతో సుపరిచితురాలు అయింది. తెలుగులో ఈమె భీమ్లా నాయక్ సినిమాలో ముఖ్య పాత్రలో నటించడం ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చింది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఈ అమ్మడికి విరూపాక్ష సినిమాతో భారీ విజయం దక్కింది. తెలుగులో వరుసగా సార్, విరూపాక్ష, బింబిసార సినిమాలతో సక్సెస్‌లు దక్కాయి. దాంతో ఈ అమ్మడు ఎక్కువ ఆఫర్లు దక్కించుకుంది. ప్రస్తుతం తెలుగులో ఈమె మూడు సినిమాల్లో నటిస్తోంది. మూడు సినిమాలు సైతం ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న అఖండ 2 సినిమాలోనూ ఈమె కీలక పాత్రలో కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఆ విషయమై అధికారికంగా క్లారిటీ రాలేదు. నారి నారి నడుమ మురారి సినిమాలోనూ ఈమె నటిస్తున్న విషయం తెల్సిందే.